

ధర్పల్లిలో బీఆర్ఎస్ ఎన్నికల మ్యానిఫెస్టోను వివరిస్తున్న జడ్పీటీసీ మాధవి



రామాయంపేట: కోమటిపల్లిలో ర్యాలీ తీస్తున్న పురపాలిక చైర్మన్ పల్లె జితేందర్‌గౌడ్

# లక్ష మెజార్టీతో పద్మారెడ్డి విజయం ఖాయం

● బీఆర్ఎస్ ఎన్నికల ప్రచారంలో మున్సిపల్ చైర్మన్ పల్లె జితేందర్‌గౌడ్, జడ్పీటీసీ పట్లోరి మాధవి, ఎంపీపీ శేరి నారాయణరెడ్డి ధీమా

రామాయంపేట/చిన్నశంకరంపేట/మెదక్ రూరల్/ మెదక్ మున్సిపాలిటీ, నవంబర్ 20: మెదక్ ఎమ్మెల్యే, ప్రస్తుత బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి పద్మాదేవేందర్‌రెడ్డి లక్ష మెజార్టీతో విజయం సాధిస్తారని రామాయంపేట పురపాలిక చైర్మన్ పల్లె జితేందర్‌గౌడ్, జడ్పీటీసీ మాధవి, హవేళీఘనపూర్ ఎంపీపీ శేరి నారాయణ రెడ్డి వేర్వేరు ప్రచారాల్లో ధీమా వ్యక్తం చేశారు. సోమవారం రామాయంపేట పురపాలికలోని వేర్వేరుగా ఎన్నికల ప్రచారాలను చేపట్టారు. పురపాలికలోని కోమటి పల్లి, 8వ వార్డులో చైర్మన్, బీఆర్ఎస్ నాయకులు ప్రచారం అనంతరం మాట్లాడారు. కార్యక్రమంలో పట్టణాధ్యక్షుడు, కౌన్సిలర్లు నాగరాజు, దేమె యాదగిరి, సుందర్‌సింగ్, చిలుక గంగాధర్, మల్యాల కవిత, చంద్రపు శోభ, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ సరాఫ్ యాదగిరి, కృష్ణాగౌడ్, బాలుగౌడ్, ఇమ్రాన్, రమేశ్, నర్సింహులు, రవి, ఆసీఫ్ ఉన్నారు.

☛ జడ్పీటీసీ మాధవి ఆధ్వర్యంలో సోమవారం మండలంలోని ధర్పల్లిలో మెదక్ బీఆర్ఎస్ అభ్యర్థి పద్మాదేవేందర్‌రెడ్డికి మద్దతగా ఇంటింటికీ ఎన్నికల ప్రచారాన్ని నిర్వహిస్తూ బీఆర్ఎస్ ఎన్నికల మ్యానిఫెస్టోను ప్రజలకు వివరించారు. ఎన్నికల ప్రచారంలో సర్పంచులు సిద్ధిరాంరెడ్డి, జ్యోతి రమాదేవి, మాజీ ఎంపీటీసీ ఉప్పరి శ్రీను, మాజీ సర్పంచ్ కుమార్‌గౌడ్,నాయకులు మహిపాల్‌రెడ్డి, బాగారెడ్డి, హేమచంద్రం, కుమార్, మహేశ్, తదితరులు పాల్గొన్నారు.

☛ హవేళీఘనపూర్ ఎంపీపీ శేరి నారాయణ రెడ్డి ఆధ్వర్యంలో మండలంలోని రాజ్‌పేట్, పోచంరాల్ పలు గ్రామాల్లో సోమవారం ఇంటింటికీ ఎన్నికల ప్రచారంలో నిర్వహించారు. గడపగడపకూ వెళ్లి కారు గుర్తుకు ఓటు వేసి మెదక్ అభ్యర్థి పద్మాదేవేందర్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను కోరారు. కార్యక్రమంలో సర్పంచులు, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.



రాజ్‌పేట్‌లో ఇంటింటికీ ప్రచారం నిర్వహిస్తున్న హవేళీఘనపూర్ ఎంపీపీ శేరి నారాయణ రెడ్డి

☛ జిల్లా కేంద్రం మెదక్‌లో బీఆర్ఎస్ ఎన్నికల ప్రచారం జోరుగా కొనసాగుతున్నది. మెదక్ బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి మద్దతుగా సోమవారం మున్సిపల్ చైర్మన్ చంద్రపాల్, వైస్ చైర్మన్ మల్లికార్జున్‌గౌడ్, మార్కెట్ కమిటీ చైర్మన్ బట్టి జగపతి, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు గంగాధర్ ఆధ్వర్యంలో ఆయా వార్డుల్లోని వాడవాడల్లో ఇంటింటీ ప్రచారం నిర్వహించారు. ఎన్నికల ప్రచారంలో కౌన్సిలర్ కృష్ణారెడ్డి, మాజీ కౌన్సిలర్లు చంద్రకళ, జగదీశ్, నాయకులు గట్టేశ్, జగదీశ్, రుక్మల్‌చారి, నగేశ్, పాప య్య, ప్రసాద్, రమేశ్, కార్యకర్తలు పాల్గొన్నారు.

☛ మెదక్ మండలంలోని మంబోజిపల్లిలోఎన్నికల ప్రచారంలో భాగంగా బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పద్మాదేవేందర్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని మంబోజిపల్లి సర్పంచ్ గంజి ప్రభాకర్ ఆధ్వర్యంలో గడపగడపకు వెళ్లి కారు గుర్తుకు ఓటు వేయాలని ఓటర్లను కోరారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ సత్తయ్య, బీఆర్ఎస్ నాయకులు నవీన్, రాములు, శ్రీనివాస్, వెంకటేశం, రమేశ్ తదితరులు పాల్గొన్నారు.



మెదక్ : బీఆర్ఎస్ మ్యానిఫెస్టోను ప్రజలకు వివరిస్తున్న మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్



రామాయంపేట: కేసీఆర్ కాలనీలో ప్రచారం చేస్తున్న కౌన్సిలర్ దేమె యాదగిరి, కాలనీ వాసులు



మెదక్ : వార్డుల్లో ఇంటింటీ ప్రచారంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు



మెదక్: మంబోజిపల్లిలో ఇంటింటికీ ప్రచారం నిర్వహిస్తున్న సర్పంచ్ ప్రభాకర్, నాయకులు



చిన్నశంకరంపేటలో ఇంటింటికీ ఎన్నికల ప్రచారాన్ని నిర్వహిస్తున్న మాజీ సర్పంచ్ కుమార్‌గౌడ్



గులాబీ కండువా కప్పి రమేశ్‌ను బీఆర్ఎస్ పార్టీలోకి ఆహ్వానిస్తున్న రాష్ట్ర నాయకుడు దేవేందర్‌రెడ్డి

## కాంగ్రెస్ నుంచి బీఆర్ఎస్‌లో చేరిక

మెదక్ అర్బన్,నవంబర్ 20: హవేళీఘనపూర్ మండలంలోని కొత్తపల్లికి చెందిన కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు రమేశ్ గులాబీ కండువా కప్పుకున్నాడు. సోమవారం బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకుడు దేవేందర్‌రెడ్డి గులాబీ కండువా కప్పి బీఆర్ఎస్ పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా రమేశ్ మాట్లాడుతూ మరోసారి మెదక్ ఎమ్మెల్యే అభ్యర్థి పద్మాదేవేందర్‌రెడ్డి గెలిస్తేనే నియోజకర్గంలో అభివృద్ధి సాధ్యమన్నారు. కాంగ్రెస్ మోసపూరితమైన హామీలుస్తుందని ఆరోపించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ తిరుపతిరెడ్డి, హవేళీఘనపూర్ మండల అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి, బీఆర్ఎస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## గత ప్రభుత్వాలు ముస్లింలను పట్టించుకోలే..

● ముస్లిం మైనార్టీ సంక్షేమానికి బీఆర్ఎస్ కృషి: మైనార్టీ కార్పొరేషన్ చైర్మన్ ఇంతియాజ్ అలీ

మెదక్, నవంబర్ 20 (నమస్తే తెలంగాణ) : ముస్లిం మైనార్టీల సంక్షేమానికి బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రాధాన్యతనిస్తూ వివిధ పథకాల ప్రవేశపెట్టిందని 'హజ్ కమిటీ' చైర్మన్ మహమ్మద్ సలీం, మైనార్టీ కార్పొరేషన్ చైర్మన్ ఇంతియాజ్ అలీ అన్నారు. సోమవారం మెదక్‌లోని భారత్ ఫంక్షన్ హాల్‌లో విలేకరులతో మాట్లాడారు. గత ప్రభుత్వాలు ముస్లింలను పట్టించుకోలేదని, దేశంలో ఏ రాష్ట్ర ప్రభుత్వం ముస్లిం మైనార్టీలకు ప్రవేశపెట్టలేనని పథకాలను బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రవేశపెట్టినట్లు తెలిపారు. పేద ముస్లింలను ఆదుకునేందుకు షాదీ ముబారక్, ఇమామ్‌లను గౌరవిస్తూ రూ.5 వేలు వేతనమిస్తున్నారని, తిరిగి అధికారంలోకి వస్తే రూ.10వేలు చేయనున్నట్లు చెప్పారు. మైనార్టీ కార్పొరేషన్ ద్వారా వంద శాతం సబ్సిడీ కింద రుణాలు అందజేసి ఉపాధి కల్పిస్తున్నట్లు పేర్కొన్నారు. తిరిగి కేసీఆర్ ప్రభుత్వం అధికారంలోకి రావాలంటే మెదక్ బీఆర్ఎస్ అభ్యర్థి పద్మాదేవేందర్‌రెడ్డికి ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. సమావేశంలో బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకుడు , ఇఫ్కో డైరెక్టర్ దేవేందర్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ చంద్రపాల్, వైస్ చైర్మన్ మల్లికార్జున్‌గౌడ్, మార్కెట్ కమిటీ చైర్మన్ బట్టి జగపతి, బీఆర్ఎస్ రాష్ట్ర మైనార్టీ నాయకులు ఖయుం చందా, పట్టణం మైనారిటీ అధ్యక్షుడు ఖాజా సోహెల్, కార్యదర్శి ఫారూక్, మున్సిపల్ కౌన్సిలర్ సమీయొద్దీన్, కోఆప్షన్ సభ్యుడు ఉమర్ మెహియొద్దీన్, సోషల్ మీడియా కన్వీనర్ జుబేర్ అహ్మద్, అంజద్, అజ్గర్, షహీద్, ముజీబ్, గౌస్‌ఖురేషీ, సాధిక్, ఖాదర్ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న మైనారిటీ కార్పొరేషన్ చైర్మన్ ఇంతియాజ్ అలీ



మెదక్: రిజిస్టర్‌ను తనిఖీ చేస్తున్న సంతోష్‌కుమార్ తుకారాం

## ఎన్నికల వేళ చెక్‌పోస్టుల పాత్ర కీలకం

● తనిఖీలో జిల్లా పోలీస్ పరిశీలకుడు సంతోశ్‌కుమార్

మెదక్ అర్బన్, నవంబర్20: రాష్ట్రంలో ఎన్నికలు సజావుగా నిర్వహించేందుకు చెక్‌పోస్టులు కీలకపాత్ర వహిస్తాయని జిల్లా పోలీస్ పరిశీలకుడు సంతోష్‌కుమార్ తుకారం అన్నారు. సోమవారం జిల్లాలోని నార్సింగి, చేగుంట పోలీస్‌స్టేషన్, చిన్నశింకరంపేట ఎస్ఎస్‌టీ చెక్‌పోస్టును ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... జిల్లాలోని 7 చెక్ పోస్టుల్లో జిల్లా సిబ్బంది, సాయుధ బలగాలతో కూడిన పహారాతో పకడ్బందీగా 24/7 చెక్‌పోస్టులు నిర్వహిస్తున్నామన్నారు. అక్రమ మార్గంలో ఎటువంటి మద్యం, డబ్బు, ప్రజలను ప్రలోభ పెట్టే వస్తువులను జిల్లాకు రాకుండా చూడాలని ఆదేశించారు. అనంతరం చిన్నశంకరంపేట ఎస్ఎస్‌టీ చెక్ పోస్టు వద్ద వాహన తనిఖీలు చేసిన వాహన నమోదు చేసిన రిజిస్టర్‌ను పరిశీలిండంతో పాటు ప్రత్యక్షంగా పోలీస్ సిబ్బంది వాహనాలు తనిఖీలు చేస్తున్న తీరును క్షేత్ర స్థాయిలో పరిశీలించారు.

## ఎన్నికల విధుల్లోని అధికారులకు పోలింగ్ కేంద్రాలు కేటాయింపు

● ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ రాజర్షి షా

మెదక్ రూరల్, నవంబర్ 20: మెదక్ జిల్లాలో ఎన్నికల విధుల్లో నిమగ్నమైన అధికారులకు పోలింగ్ కేంద్రాలు, పోలింగ్ తేదీలను ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ రాజర్షి షా వివరించారు. మెదక్ , నర్సాపూర్ నియోజకవర్గ ఆర్ఓ, నోడల్ అధికారులకు సోమవారం తన చాంబర్‌లో ఆయన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్నికల అధికారి మాట్లాడుతూ.. మెదక్ నియోజకవర్గంలో 22 టీంలు, 22 రూట్లు, నర్సాపూర్ నియోజకవర్గంలో 12 రూట్లు, 12 టీంలు ఏర్పాటు చేశామన్నారు. మెదక్‌లో 1129, నర్సాపూర్‌లో 1072 ఎన్నికల విధులు నిర్వహించే పీఓలు, ఏపీఓలు ఈ నెల 22, 24, 25 తేదీల్లో, పోలీసు, సెక్టోరియల్ అధికారులకు ఈ నెల 23, 24, 25 తేదీల్లో ఐడీఓసీలో ఏర్పా టు చేసిన పోలింగ్ కేంద్రంలో ఓటు హక్కు వినియోగించుకోవాలన్నారు.విషయాన్ని అభ్యర్థులకు తెలుపాలని ఆదేశించారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, ఆర్వోలు అంబదాస్, రాజేశ్వర్‌రావు, శ్రీనివాస, నోడల్ అధికారులు పాల్గొన్నారు.

## 25, 26 తేదీల్లో రాష్ట్ర స్థాయి చెస్ పోటీలు

మెదక్ అర్బన్, నవంబర్ 20: ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా జిల్లా చెస్ అసోసియేషన్ రాజేందర్ ఆధ్వర్యంలో సోమవారం జిల్లా కేంద్రంలోని ఇందిరాగాంధీ స్టేడియంలో జిల్లా స్థాయి చెస్ పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా అండర్15 బాలురు, అండర్15 బాలికలు ఈ పోటీల్లో ప్రథమ స్థానం సాయి వేదార్థి, ద్వితీయ స్థానం అఖిల, తృతీయస్థానం పావని గెలుపొందారు. గెలుపొందిన ఈ అభ్యర్థులు ఈ నెల 25, 26 తేదీల్లో రాష్ట్ర స్థాయిలో పోటీల్లో పాల్గొంటారని రాజేందర్ వెల్లడించారు.

## జిల్లా గ్రీవెన్సెస్ కమిటీకి 65 దరఖాస్తులు

మెదక్ అర్బన్, నవంబర్20: తెలంగాణ రాష్ట్ర సాధారణ ఎన్నికలు-2023 నేపథ్యంలో మెదక్ జిల్లా పరిధిలో ఏర్పాటు చేసిన జిల్లా గ్రీవెన్సెస్ కమిటీకి గత నెల 9వ తేదీ నుంచి నవంబర్ 20 వరకు మొత్తం 65 దరఖాస్తులు వచ్చినట్లు సోమవారం జిల్లా ఎన్నికల అధికారి రాజర్షి షా ఒక ప్రకటనలో తెలిపారు. 55 దరఖాస్తులకు సంబంధించిన వ్యక్తులు తగిన ఆధారాలు చూపడంతో జిల్లా గ్రీవెన్సెస్ కమిటీ ద్వారా రూ.1,41,4,490లు చెల్లించామని వెల్లడిచారు.

## కల్వకుంటలో మద్యం పట్టివేత

నిజాంపేట, నవంబర్20: మండలంలోని కల్వకుంట గ్రామానికి చెందిన రంగా రమేశ్ వద్ద నుంచి 5.2 లీటర్ల మద్యం పట్టుకొని కేసు నమోదు చేసినట్లు నిజాంపేట ఎస్సై శ్రీనివాస్‌రెడ్డి సోమవారం తెలిపారు. తెలంగాణలో ఈ నెలాఖరులో జరగనున ఎన్నికల నేపథ్యంలో మద్యంను అక్రమంగా తరలించిన, నిల్వ ఉంచిన వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని ఎస్సై హెచ్చరించారు.

## ముమ్మరంగా వాహనాల తనిఖీ

చిన్నశంకరంపేట, నవంబర్ 20: మండలంలోని అంబాజీపేట గ్రామ శివారులోని మెదక్ చేగుంట రహదారిపై సోమవారం ఎఫ్ఎస్‌టీ అధికారులు ముమ్మరంగా వాహనాలను తనిఖీ చేశారు. వాహనాలను తనిఖీ చేసిన వారిలో ఎఫ్ఎస్‌టీ అధికారి వేణుమాధవ్, టీం సభ్యులు రాజు, గోపాల్, ఎం రాజు ఉన్నారు.